www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 4 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28,శనివారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 4 | Rangareddy | Editor : Yela Purushotham | 28,Saturday,March,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## స్వయంభు హనుమాన్ దేవాలయంలో కాసు వాగు రైతుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు



నాదర్గుల్ డివిజన్ మార్చి 27( నగర నిజం) మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గుల్ కాసు వాగు రైతుల ఆధ్వర్యం లో సర్వే 613 లో స్వయంగా వెలసిన హనుమాన్ దేవాలయం లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రానున్న రోజుల్లో హనుమాన్ దేవాలయంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని భక్తులకు మంగళవారం,శనివారం దర్శన సౌకర్యం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ హనుమాన్ దేవాలయాన్ని దర్శించలేకపోయాము ఇకనుండి ప్రతి సంవత్సరం ప్రతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామనిదర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చూస్తామని వారు తెలిపారు.మా తాతల కాలం నుండి పాడిపంటలు పండించే వాళ్ళమని ఇక్కడ వ్యవసాయం చేసే వాళ్ళమని అప్పటినుండి ఈ స్వయంభుగా వెలసిన హనుమంతుని పూజిస్తున్నామని కాసు వాగు రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి మహేష్, చిర్ర రాజు, బొద్రమోన్ లింగం, తిరుపతి బాబు, జెనిగ శ్రీనివాస్, బండారి మల్లేష్, బొద్రమోని శివ, రాజశేఖర్, వంకా ప్రభాకర్, బొద్రమోని లక్ష్మణ్, తిరుపతి రాజు ముదిరాజ్, బొద్ర మౌని జగన్ ముదిరాజ్, చిర్రా బిక్షపతి, గండికోట దశరథ, బండారి కామేష్, వంక నరసింహ, శ్యామల లక్ష్మయ్య, బొ ద్రమోని వెంకటేష్, మర్రి సుధాకర్ రెడ్డి, కర్ర సాయి, కోయడ జంగయ్య గౌడ్, తిరుపతి భాస్కర్, డొప్ప రాము, గుడాల బాబు ముదిరాజ్, బొద్రమోని భాస్కర్, బొద్రగోని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కగూడలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

**పండుగ వాతావరణం సంచరించుకున్న దేవాలయాలు**
**భాజా, భజంత్రీలు, పెళ్లి మండపాలతో అలరించిన రామాలయాలు**
**శ్రీరాముడిని నినాదాలతో మారుమ్రోగిన ఆలయాలు**
**పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు, భక్తులు, అశేష జనవాహిని**
**శ్రీరామనవమితో తుర్కగూడలో ఒక పండుగ వాతావరణం**



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : సీతారాముల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని తుర్కగూడ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తుర్కగూడ గ్రామంలో భక్తుల జయజయధ్వానాల మధ్య, జైశ్రీరామ్ నినాదాల హోరీరులో హనుమాన్ దేవాలయంలో గ్రామ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభిలత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు కుటుంబ సభ్యులు మేళాతాలల మధ్య తన ఇంటినుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు నూతన పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిలత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాధి సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆధ్యాత్మిక సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని చింతనతోనే మానసిక ప్రశాంతంగా లభిస్తుందని అన్నారు. సీతారాముల అనుగ్రహం అందరికి లభించాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామనవమని, రాష్ట్రంలో తెలుగు వాకిళ్ళన్ని పండుగ శోభయామానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను, చేకూర్చాలని, రైతులకు సకాలంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని సీతారాములవారిని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని సీతారాముల వారిని కోరినట్లు తెలిపారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరామరూపంలో మానవ జన్మ పొందాలని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య, మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి, తుర్కగూడ ఉప సర్పంచ్ ఏనుగు వెంకట్ రాంరెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం



మహేశ్వరం మార్చి 27 నగరనిజం :జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ రావిరాలలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం శ్రీ లక్ష్మీ నరసింహ భజన మండలి శ్రీ వీరాంజనేయ భజన మండలి మరియు శ్రీ రామాంజనేయ భజన మండలి అధ్యక్షులు యువజన నాయకులు మరియు భక్తుల సహకారంతో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకార్ మధు మోహన్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం పాల్గొన్నారు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# నగరనిజం జిల్లా అనుబంధం

## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం





బాలాపూర్ డివిజన్ మార్చి 27 (నగరనిజం)మహేశ్వరం నియోజకవర్గంలోని శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ బాలాపూర్ లోని దేవతల గుట్ట స్వయంభు ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం పుష్పాలతో అలంకరించి,వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కల్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణం లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాలాపూర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు ప్రసాదాలను అందజేశారు. సీతారాముల కల్యాణానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కౌశిక్ రెడ్డి, బడంగ్పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఈ సంవత్సరం శ్రీరామ నవమి వేడుకల నిర్వాహకులు కళ్లెం సంజీవరెడ్డి, కళ్లెం ప్రకాశ్ రెడ్డి, కళ్లెం భారతి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి, శివారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పన్నాల కృష్ణారెడ్డి, సిల్వేరు సాంబశివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వైభవంగా సీతారాముల కళ్యాణ ఉత్సవాలు



రాయికల్ మార్చి 27 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణ ఉత్సవాలు.వైభవంగా నిర్వహించారు.పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస సాయిరాజ్, ఉపసర్పంచ్ శంకర్, గుగ్గిళ్ళ రాజం,యాచమనేని,మునీందర్ రావు, రాజారెడ్డి, తిరుపతి నందునాయాక్ అనుపురం,రమేష్ ఆంజనేయ స్వామి మాల దారులు మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# మియాపూర్‌లో సీతారాముల దివ్య కళ్యాణం

## పెళ్లి వాతావరణంలో మెరిసిన ఆధ్యాత్మిక మహోత్సవాలు





కుత్బుల్లాపూర్, మార్చి 27 (నగర నిజం ప్రతినిధి): మియాపూర్ ప్రాంతం మొత్తం ఓ వైభవమైన వివాహ వాతావరణంలో మునిగిపోయింది. సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్, అరబిందో కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు అచ్చం పెళ్లి సంబరాలను తలపిస్తూ అద్భుతంగా సాగాయి. పూలతో అలంకరించిన మండపాలు, మంగళ వాయిద్యాల నాదం, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల దివ్య కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ శుభ వేడుకల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. వారు వరుడు–వధువు ఆశీర్వాద వేడుకలో పాల్గొన్న అతిథుల్లా కనిపిస్తూ భక్తులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్ మరియు అరబిందో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పెళ్లి వేడుకలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా ఏర్పాటు చేశారు. పూలమాలలు, తీర్థ ప్రసాదాలు, మంగళహారతులు కలిసి ఈ మహోత్సవాన్ని నిజమైన దివ్య వివాహంగా తీర్చిదిద్దాయి. ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించడం వేడుకకు మరింత శోభను తీసుకొచ్చింది. ఈ వేడుకల్లో వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, రవి కుమార్, గోకినేపల్లి రమేష్, నాని, అశోక్, రాజేష్, సతీష్, గురువులు, వినయ్, జగన్, మనోజ్, నవీన్ యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీతారాముల దివ్య కళ్యాణం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీరాముడి కటాక్షం ప్రతి ఇంట్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.





# శ్రీరాముని ధైర్యం సీతమ్మ మానసిక స్థైర్యం కలబోసిన కళ్యాణం







రాయికల్ మార్చి 27 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్న పెల్లి గ్రామంలో పవిత్ర గోదావరి నదీతీరాన నెలకొన్న శ్రీ సీతారామాలయం లో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు కళ్యాణం హోమం పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ అర్చకులు రమేష్, కృష్ణ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు శ్రీరాముని ధైర్యం,సీతమ్మ మానసిక స్థైర్యం నేటి తరానికి అత్యంత అవసరమని పురోహితులు అన్నారు. సీతారాముల అన్యోనత యువతీ యువకులకు ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,కొడిపెల్లి అమ్మ ఉపసర్పంచ్ వేల్పుల భూమేశ్, వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ కొడిపెల్లి ఆంజనేయులు, ఆంజనేయ స్వామి మాల దారులు కర్నె మురళి, చెన్నమనేని అమ్మాయి దంపతులు,రామకోటి భక్తులు వరదరాజేశ్వర రావు దంపతులు , నాయకులు కోల శ్రీనివాస్ మల్లారెడ్డి,మహిళా మండలి సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు మహిళలు , పాల్గొన్నారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు.

# పోచారంలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

**పండుగ వాతావరణం సంచరించుకున్న దేవాలయాలు**

**భాజా, భజంత్రీలు, పెళ్లి మండపాలతో అలరించిన రామాలయాలు**

**శ్రీరాముడిని నినాదాలతో మారుమ్రోగిన ఆలయాలు**

**పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు, భక్తులు, అశేష జనవాహిని**

**శ్రీరామనవమితో పోచారంలో ఒక పండుగ వాతావరణం**



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : సీతారాముల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పులకంటి వెంకటరాంరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో భక్తుల జయజయధ్వానాల మధ్య, జైశ్రీరామ్ నినాదాల హోరీరులో హనుమాన్ దేవాలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పులకంటి వెంకటరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో అభిలత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులకంటీ పుల్లారెడ్డి, పులకంటి వెంకటరాంరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు మేళాతాలల మధ్య తమ ఇంటినుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు నూతన పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిలత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాధి సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పులకంటి వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ... ఆధ్యాత్మిక సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని చింతనతోనే మానసిక ప్రశాంతంగా లభిస్తుందని అన్నారు. సీతారాముల అనుగ్రహం అందరికి లభించాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామనవమని, రాష్ట్రంలో తెలుగు వాకిళ్ళన్ని పండుగ శోభయామానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను, చేకూర్చాలని, రైతులకు సకాలంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని సీతారాములవారిని కోరినట్లు తెలిపారు. పోచారం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని సీతారాముల వారిని కోరినట్లు తెలిపారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరామరూపంలో మానవ జన్మ పొందాలని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మైలారం నర్సింహ భక్తులకు అన్నదానం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, ఉపసర్పంచ్ మైలారం కృష్ణ, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, గ్రామస్థులు దొంకరి శ్రీనివాస్, నాయిని శ్రీశైలం, కేశమోని లింగస్వామి, కాటం నర్సింహ, తూల మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటపురం ఆచారి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.ద

# శ్రీ రామనవమి సందర్భంగా అన్నదానానికి విరాళం... సేవాభావాన్ని చాటిన రాకేష్ జాలిగం



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నగర నిజం ప్రతినిధి): శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న అన్నదాన ప్రసాద కార్యక్రమానికి ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ జాలిగం సేవాభావాన్ని చాటుతూ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీరాంనగర్ కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డికి రూ. 50,000 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం స్థానికంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడగా, అన్నదాన సేవ ద్వారా భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని నాయకులు పేర్కొన్నారు. రామనవమి సందర్భంగా నిర్వహించే ఈ అన్నదానం ద్వారా అనేక మంది భక్తులకు ప్రసాదం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న నగర్ మాజీ ప్రెసిడెంట్ రామచందర్ కూడా కార్యక్రమంలో పాల్గొని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాకేష్ జాలిగం మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరాముని కృపతో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# పెద్దతూప్ర వద్ద సర్కారు భూమిలో ఆలయ నిర్మాణానికి హైకోర్టు బ్రేక్..!

**రోడ్డు ఫుట్ పాత్ స్థలాన్ని ఆక్రమించుకొని ఆలయం నిర్మిస్తున్నారని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన స్థానికులు**

**నిర్మాణదారులతోపాటు కలెక్టర్, రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం**





రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర వద్ద వివాదాస్పద ప్రభుత్వ స్థలంలో ఆలయ నిర్మాణ పనులకు హైకోర్టు బ్రేకులు వేసింది. ఈ మేరకు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం.... ఈ వ్యవహారంపై వాస్తవాలు ఏమిటో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తో పాటు శంషాబాద్ రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర – అమీర్ పేట్ వెళ్లే దారిలో 100 ఫీట్ల రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని కొందరు స్థానికులు అక్రమంగా ఆలయ నిర్మాణం చేపడుతున్నారని పెద్దతూప్ర గ్రామానికి చెందిన మడిగల వెంకటయ్య, మునగాల అర్చన హైకోర్టును ఆశ్రయించారు. సర్వే నంబర్ 183 లోని ప్రభుత్వ స్థలంలో నుండి పెద్దతూప్ర నుండి అమీర్పేట్ వెళ్లడానికి 100 ఫీట్ల రోడ్డు ఉన్నదని మడిగల వెంకటయ్య, మునగాల అర్చన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో విస్తరించనున్నారని, అయితే కొందరు స్థానికులు ఉద్దేశ్య పూర్వకంగా రోడ్డు స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా రాత్రికి రాత్రి ఆలయ నిర్మాణం పనులు చేస్తున్నారని వారు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని మడిగల వెంకటయ్య, మునగాల అర్చన వాపోయారు. దీంతో పెద్దతూప్ర – అమీర్ పేట్ వెళ్లే రోడ్డులో ప్రభుత్వ (రోడ్డు) స్థలంలో గ్రామస్తులు చేపట్టిన ఆలయ నిర్మాణం పనులకు హైకోర్టు తాత్కాలికంగా బ్రేకులు వేసింది. 100 ఫీట్ల రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని ఆలయ నిర్మాణం ఏ విధంగా చేపడుతారని న్యాయస్థానం నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసింది. ఆలయ నిర్మాణానికి సంబంధించిన ఆధారాలు,డాక్యుమెంట్స్ ను సమర్పించాలని నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 13వ తేదీ వరకు గడువు విధిస్తూ న్యాయస్థానం స్టే ఆర్డర్ విధించింది. మరోవైపు పెద్దతూప్ర లో ప్రభుత్వ రోడ్డు స్థలం ఆక్రమణ, ఆలయ నిర్మాణానికి సంబంధించి వాస్తవాలు ఏమిటో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తో పాటు శంషాబాద్ రెవెన్యూ అధికారులకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీంతో పెద్దతూప్ర గ్రామం లో సర్వే నంబర్ 183 లోని వివాదాస్పద ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఆలయ నిర్మాణం పనులకు తాత్కాలికంగా బ్రేకులు పడినట్లయింది.

# నవమి వేడుకల్లో సుడిగాలి పర్యటన చేసిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**శంషాబాద్ తోపాటు వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలకు హాజరైన గులాబీ నేత కార్తీక్ రెడ్డి**





రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు, బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో శంషాబాద్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం నాడు శంషాబాద్ తో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి..... ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం నాడు శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ పట్టణంతో పాటు ఆర్బీ నగర్, సాతంరాయి, తొండుపల్లి, చిన్న గోల్కొండ, నానాజీపూర్ తదితర గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్తీక్ రెడ్డి.... స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కొనమోల్ల శ్రీనివాస్, చిన్న గండు రాజేందర్, మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), మడపతి పరమేశ్వరి నరేందర్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, రాచమల్ల జయసింహ, మురళి గౌడ్, పెట్రోల్ సాయి గౌడ్, గుంటి చరణ్, చిలకమర్రి పరంధాములు, రమేష్ రాథోడ్, కమ్మదానం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ' ఘనంగా మంచాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం '

## వేదమంత్రోచ్చారణలతో కళ్యాణాన్ని నిర్వహించిన గ్రామ పురోహితులు ప్రసన్న కుమార్ శర్మ



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచాల గ్రామంలోని శ్రీ హరిహర క్షేత్రంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రామ పురోహిత వంశానికి చెందిన బ్రహ్మశ్రీ పేరూరు నరహరి శర్మ -- లీలావతి దంపతుల కుమారుడు ప్రసన్న కుమార్ శర్మ స్వయంగా వేదమంత్రోచ్చారణలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ కళ్యాణోత్సవంలో ఈసారి స్వయంగా మంత్రాలు చదువుతూ తనదైన శైలిలో కళ్యాణాన్ని నిర్వహించిన ప్రసన్న కుమార్ శర్మ సేవలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. చాలా రోజుల తర్వాత ఆయన గ్రామంలో స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో కూడా ఆయన వ్యక్తిగతంగా ఎన్నో సేవలు అందిస్తున్నారని, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మీయ శిష్యుడిగా ప్రసన్న కుమార్ శర్మ గుర్తింపు పొందారు. సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ మారకుండా తనదైన శైలిలో నాయకుల మన్ననలు పొందుతున్నారని గ్రామస్థులు కొనియాడారు. జిల్లాకు డాక్టర్ రాజశేఖర్ రెడ్డిని తీసుకువచ్చిన తొలి వ్యక్తిగా కూడా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో హరిహర క్షేత్ర దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత అందరూ కలిసి సహకరించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ.. తాను చిన్నప్పటి నుంచే పౌరోహిత్యంలో ఉన్నానని, భగవంతునిపై గాఢమైన భక్తి తనకు ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటానని పేర్కొన్నారు. అంతేకాకుండా, సుమారు 16 సంవత్సరాల క్రితం ఇదే గ్రామంలో తన సొంత ఖర్చులతో ఒక ఎకరా స్థలంలో సుమారు రూ.1.27 కోట్లతో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించి, దానిని శ్రీంగేరి శారద పీఠంకు సమర్పించడం ఆయన సేవాభావానికి నిదర్శనం. ప్రస్తుతం ఆ దేవాలయంలో నిత్యపూజలు నిర్వహించబడుతున్నాయి. మొత్తంగా ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజల హృదయాలను ఆనందంతో నింపింది. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ' ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం '



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : సీతారాముల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని నెర్రపల్లి గ్రామ సర్పంచ్ గోడెండ్ల హేమలత శ్రీహరి అన్నారు. శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో భక్తుల జయజయధ్వానాల మధ్య జైశ్రీరామ్ నినాదాల హోరిలో గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి నేతృత్వంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత శ్రీహరి మాట్లాడుతూ... సీతారాముల దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ ఏడాది ప్రజలకు, రైతులకు మంచి జరగాలని ఆ సీతారాములవారిని కోరినట్లు చెప్పారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందాలని, యావత్తు మానవాళి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం అన్నారు. గ్రామ ప్రజలపై ఆ సీతారాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, గ్రామంలో ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా ఉండుటకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పక్కన బోరు వేసేందుకు గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు సభ్యులు పద్మ అరుణ్, అఖిల, రేణుకా, దనరసింహ, శ్రీధర్, బాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రం ప్రారంభించి మంచినీటిని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూడిద వెంకటేష్






జవహర్ నగర్, నగర నిజం న్యూస్ మార్చి 27: ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ పరిధిలోని 28వ డివిజన్, చంద్రాపూర్ కాలనీలోని మదర్ తెరిసా వికలాంగుల కాలనీలో శ్రీరామనవ మి ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని చలివేంద్రాన్ని కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఏర్పాటు చేశారు. దివంగత బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ నిహారిక వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, విశ్వకర్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాష పెల్లి రమేష్ చారి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిహారిక వెంకట్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ సేవలో శ్రీకాంత్ గుర్తుగా ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు శ్రీకాంత్, తండ్రి అయిన బూడిద వెంకటేష్ చేపట్టడం అభినందనీయమని అన్నారు. వేసవి కాలంలో మంచినీటి అవసరం ఎంతో ఉంటుందని, ముఖ్యంగా కార్మికులు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పేదల కోసం ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలకు ఎప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కాలనీ అభివృద్ధికి, ప్రజా సేవకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంచినీరుతో పాటు వారానికి ఒకసారి మజ్జిగ అందజేయడం ప్రతి సంవత్సరం ఈ చలి వేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, మహేందర్ యాదవ్, మాట్లా వినయ్, భాస్కర్ గౌడ్, కిషోర్, దివాకర్, ఎం మంజుల, రవి, కే శ్రీను, కే వెంకటేష్, కిరణ్, భరత్ మీనాక్షి, కే వెంకటేష్, బాలమురళి, బి శ్రీను, బి బాబు, సంతోష్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ -భక్తుల సందడి



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నగర నిజం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకలకు కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు జాలిగం రాకేష్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినం సందర్భంగానిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు భక్తి పరవశంతో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రాంగణం భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగింది. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, మురళి, సతీష్ రెడ్డి, బసవరాజు, విజయ్ కుమార్, చంద్రమోహన్ తదితర ప్రముఖులు, స్థానిక నాయకులు, కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవం కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచిందని స్థానికులు పేర్కొన్నారు.



# శ్రీ రామ నవమి వేడుకల్లో ఘనంగా రాములోరి కళ్యాణాలు













నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, 27 మార్చి: జవహర్ నగర్ పరిధిలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ కాలనీలలో ఆలయాలు భక్తులతో కిక్కిరిసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగుల సతీష్, మాజీ కార్పొరేటర్ కూతడి సాయికుమార్, విజయ్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల సాన్నిధ్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ప్రగతి నగర్ ఫైర్విట్టర్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జవహర్ నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య, కొండల్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. జవహర్ నగర్ పరిధిలోని పలు కాలనీలలో ఈ కళ్యాణ మహోత్సవాలు భక్తి వాతావరణంలో ఘనంగా కొనసాగాయి.

# శ్రీరామనవమి సందర్భంగా శాతవాహననగర్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం







ఎల్బీనగర్, మార్చి 27 (నగర నిజం): ఎల్బీనగర్ పరిధిలోని శాతవాహన నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సతీమణి జమున రాజేందర్, ఎల్బీనగర్ బీజేపీ సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీరామనవమి వేడుకలను మూడోసారి నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం వరకు కొనసాగిందని చెప్పారు. అనంతరం వాకిటి శ్రీధర్ రెడ్డి, సరిత రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, సుమారు 2500 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణ మహోత్సవంలో వాకిటి శ్రీకాంత్ రెడ్డి -- స్వప్న రెడ్డి, గుండె శ్రీధర్ గౌడ్ -- హరిత, వీరమళ్ళ చంద్రమోహన్ గౌడ్ -- హరిత, మేరెడ్డి జైపాల్ రెడ్డి -- కవిత తదితర దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించే శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్. జగదీశ్ రెడ్డి, ఎస్. శ్రీధర్ రాజు, ఎస్. నరసింహ రాజు, వి. శ్రీకాంత్ రెడ్డి, ఎస్. రవి కుమార్, టి. కరుణాకర్ రెడ్డి, ఎ. సుధాకర్ రెడ్డి, ఆర్. ఆదినారాయణ రాజు, ఇ. కృష్ణ ప్రసాద్, ఇ.వి. రమణ చారి, ఆర్.వై. భరత్ కాంత్ రెడ్డి, కె. సంతోష్ కుమార్, ఎం. లక్ష్మణ్ రెడ్డి, ఎస్. శశిధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



మొయినాబాద్, 27 మార్చ్ (నగర నిజం): మొయినాబాద్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు.పురోహితులు మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. మన్నె ప్రభాకర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధ్యపాగ కృష్ణ, ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయుడు షేకర్ రెడ్డి, రవీందర్ చారి మరియు మాజి సర్పంచ్ లు నరసింహ రెడ్డి,బుచ్చమ్మ, షాపూర్ కృష్ణ మరియు ఎం.పి టి. సి లు గొల్ల అంతయ్య, సామ రాంరెడ్డి, సామ రవీందర్ రెడ్డి. మరియు గ్రామ పెద్దలు మన్నె సదాశివ రెడ్డి,సాయిపల్ రెడ్డి,కళ్యాణం మహిపాల్ మాడి వెంకట్ రెడ్డి, నరసింహ చారి, వార్డ్ మెంబర్లు కృష్ణ , మహేందర్, కన్న మరియు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# -ఒక గంటలో 9 తులాల బంగారం రికవరీ - - తూప్రాన్ పోలీసుల చాకచక్యం-

- సీసీ కెమెరాలతో క్లూ -- బ్యాగ్ తీసుకున్న వ్యక్తి గుర్తింపు
- యజమానికి సురక్షితంగా బంగారం అప్పగింత





మెదక్ బ్యూరో :నగర నిజం :తూప్రాన్, మార్చి 27:ఈరోజు ఉదయం డయల్ 100 ద్వారా అందిన సమాచారం మేరకు బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో ఒక వ్యక్తి తన బ్యాగ్‌ను కోల్పోయినట్లు, అందులో సుమారు 9 తులాల బంగారం ఉన్నట్లు తూప్రాన్ పోలీసులకు సమాచారం అందింది.వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. ప్రాథమిక వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తూ బ్యాగ్‌ను సైడ్ హ్యాండిల్‌కు వేలాడదీసి తీసుకెళ్తుండగా, అది ప్రమాదవశాత్తు కింద పడిపోయినట్లు తెలిసింది.పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా, ఆ బ్యాగ్ స్పీడ్ బ్రేకర్ వద్ద పడిపోయి, అక్కడి నుంచి ఒక వ్యక్తి దాన్ని తీసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ వ్యక్తిని గుర్తించి అతని వద్దకు చేరుకున్న పోలీసులు, అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.పరిశీలించగా అందులో ఉన్న సుమారు 9 తులాల బంగారం (రెండు చైన్‌లు)ను గుర్తించి, యజమానికి సురక్షితంగా అప్పగించారు.తూప్రాన్ పోలీసులు చురుకుగా స్పందించి, సమర్థవంతంగా విచారణ జరిపి, కేవలం ఒక గంటలోనే మొత్తం ఆస్తిని రికవరీ చేయడం విశేషం.ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ గారు పోలీసు సిబ్బందిని అభినందించారు.

# బాలికపై లైంగిక దాడి కేసు: నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష -- రూ.1 లక్ష జరిమానా

- తూప్రాన్ కేసులో ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు కఠిన తీర్పు



మెదక్ బ్యూరో : నగర నిజం :మెదక్ జిల్లా, మార్చి 26: మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు సోమగారి భాస్కర్ (27)ను కోర్టు దోషిగా తేల్చింది.ఈ కేసులో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, సీఐ శ్రీధర్ సమగ్ర దర్యాప్తు చేసి పక్కా సాక్ష్యాధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించారు. జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసును విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎస్ఐ గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలు







కుత్బుల్లాపూర్, మార్చి 27 (నగర నిజం ప్రతినిధి): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి, భరత్ నగర్, బాలానగర్, బేగంపేట, బోయినపల్లి, అల్లాపూర్, వివేకానంద నగర్, మోతి నగర్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు భక్తులకు కనుల పండుగగా నిలిచాయి.ఈ కార్యక్రమాలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరామరాజ్యం నేటికీ పాలనకు ఆదర్శంగా నిలుస్తుందని, శ్రీరాముడు ఆదర్శ పురుషుడిగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు





వలిగొండ మార్చి 27 ( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడ్‌పల్లి, సంఘం, మరియు మొగిలిపాక గ్రామాల్లో శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామాల్లోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయి, జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగాయి.గ్రామాల వారీగా కళ్యాణ విశేషాలు: వర్కుడ్‌పల్లి గ్రామం:పట్టు వస్త్రాలు: గ్రామ సర్పంచ్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ముఖ్య అతిథులు: ఈ కళ్యాణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అన్నదానం: కళ్లెం యాదగిరి రెడ్డి కుటుంబ సభ్యులు, కుమారుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా అన్నవితరణ చేశారు.వేలం పాట: అమ్మవారి పట్టుచీరను గంధమల్ల బాలయ్య దంపతులు, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని పరమేష్ – స్వాతి దంపతులు వేలం పాటలో దక్కించుకున్నారు. వారిని అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.సంఘం గ్రామం:పట్టు వస్త్రాలు: గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అన్నదానం: సురకంటి చంద్రారెడ్డి – స్వరూప కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.భక్తుల తాకిడి: మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.మొగిలిపాక గ్రామం:పట్టు వస్త్రాలు: ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అన్నదానం: పులిపాలుపుల రాములు గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాల్గొన్న ప్రముఖులు: మామిడి సత్తిరెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, బజరంగ్ యూత్ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ వేడుకలో చురుగ్గా పాల్గొన్నారు.ఆధ్యాత్మిక వాతావరణం:వేద పండితుల మంత్రోచ్ఛారణలు, కంకణ ధారణ, జీలకర్ర బెల్లం ఘట్టాలతో కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా సాగింది. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ కమిటీ సభ్యులు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగడంతో ఉత్సవాలు దిగ్విజయంగా ముగిశాయి.

# తాండూర్‌లో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

- వేడుకలలో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి







నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 27:::జిల్లా తాండూర్ పట్టణంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని.. పలు దేవాలయంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమిని జరుపుకుంటారని, దేశవ్యాప్తంగా వివిధ ఆచారాలతో ఈ పండుగను నిర్వహిస్తారని తెలిపారు.ప్రతి గ్రామంలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని చెప్పారు. శ్రీ సీతారాములు లోకానికి ఆదర్శ దంపతులని, వారి ఆశీస్సులతో తాండూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.

# -చిత్రా లేఔట్‌లో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం - వేలాది భక్తులతో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ఎల్బీనగర్, మార్చి 27 (నగర నిజం) ఎల్బీనగర్ చిత్రా లేఔట్‌లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చిత్రా లేఔట్ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వివరించగా, ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం ఉదయం 11:50 గంటలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణంతో ప్రధాన ఘట్టానికి చేరుకుందని తెలిపారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తి పరవశంతో వీక్షించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను భక్తులు అభినందించారు. ఇక సాయంత్రం 6 గంటలకు ఎదురుకోలు వేడుక, పల్లకి సేవ, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రా లేఔట్ అధ్యక్షులు పెండ్యాల నాగేష్, ప్రధాన కార్యదర్శి జి కృష్ణారెడ్డి, కోశాధికారి మల్లికార్జున్ రేపాల, సత్యనారాయణ రెడ్డి, కృష్ణా రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శరత్ బాబు, రాజేష్, దివాకర్ రావు, శ్రీనివాస్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే చిత్రా లేఔట్ నివాసితులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా చిత్రా లేఔట్ ప్రాంతం శ్రీరామనామ స్మరణతో మార్మోగుతూ భక్తి పరవశంలో మునిగిపోయింది.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వైభవంగా జుంటుపల్లి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 27::: వికారాబాద్ జిల్లా యాలాల్ మండల్ జుంటుపల్లి శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా..శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ రామచంద్రుని ఆశీస్సులు తాండూర్ నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో ఛైర్మెన్ రాధిక రామారావు, రాఘవేందర్ రావు, నాగేశ్వర్ రావు, ప్రచార కోఆర్డినేటర్ పురుషోత్తం రావు, నాయకులు బిర్కెట్ రఘు, భగవాన్, సంకేత్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.ఇందిరా నగర్ లోతాండూర్ పట్టణం ఇందిరా నగర్ లో పునరుద్ధరణ చేయబడిన శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ రామనవమి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. సీతాదేవి, శ్రీరామచంద్ర మూర్తులకు తలంబ్రాలు వేసి మొక్కులు చెలించుకున్నారు.

# పోల్కంపల్లి గ్రామపంచాయతీలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**కొడంగల్ నగర నిజం ప్రతినిది మార్చ్ 27.పోల్కంపల్లి గ్రామపంచాయతీలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు యువకులు**

# శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భీమిడి మహేందర్ రెడ్డి లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు.



వలిగొండ మార్చి 27.( నగరనిజం) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న వర్కుడిపెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కమిటీ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించినారు.ఈ కళ్యాణ మహోత్సవంలో భీమిడి మహేందర్ రెడ్డి లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనుల్లారా ఆస్వాదించినారు, సీతారాముల కళ్యాణం మహోత్సవం గుడికి లక్ష ఇరవై వేల రూపాయలు విరాళం అందజేసినారు, వీరిని ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహచారి శాలువాతో సన్మానం చేసి అమ్మవారి ఆశీస్సులు కలగాలని దీవించినారు. భీమిడి మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా రామాలయం పునర్నిర్మాణ గుడి కోసం మూడు లక్షల రూపాయలు విరాళం అందజేసినానని, రామాలయం మండపం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేసినానని, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మొదటి పండుగ కోసం మూడు లక్షల 50వేల రూపాయలు డొనేట్ చేసినానని, గ్రామంలో ఆంజనేయస్వామి గుడి పునర్ నిర్మాణం కోసం మూడు లక్షల 50,000.రూపాయలు మరియు ప్రారంభోత్సవం లో అర్చకుల ఖర్చు నిమిత్తం ఒకలక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినానని, గ్రామంలో ప్రతి సంవత్సరం దుర్గామాత దగ్గర ఉత్సవాలు జరిపేటందుకు మండపందిమ్మె 50వేల రూపాయల తోటి ఏర్పాటు చేసినానని అన్నారు, ,గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని దాదాపు గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటివరకు 20 లక్షల 70 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని, గ్రామ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం అని మీడియా ద్వారా మాట్లాడినారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సీతారామ స్వామివారికి తలంబ్రాల సమర్పణ

- మేళతాళాలతో వైభవంగా శోభాయాత్ర..
- భక్తిపారవశ్యంలో మునిగితేలిన పటాన్చెరు





నగర నిజం పటాన్చెరు, మార్చి 27:పటాన్చెరు పట్టణంలోని శ్రీ రామ మందిరంలో శ్రీ సీతారామ స్వామివారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తలంబ్రాల సమర్పణ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా తొలుత ముదిరాజ్ సంఘం కార్యాలయం నుంచి రామ మందిరం వరకు శోభాయాత్ర నిర్వహించారు.మేళతాళాలు, డప్పు చప్పుల నడుమ భక్తుల కోలాహలంగా సాగిన ఈ ఊరేగింపు పట్టణ వీధుల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. భక్తిపాటలు, జై శ్రీరామ్ నినాదాలతో ముదిరాజ్ సోదరులు భక్తి భావంతో కదిలివచ్చారు.ఆలయానికి చేరుకున్న అనంతరం సంఘం పెద్దలు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. లోకకళ్యాణం కోసమే ఈ తలంబ్రాల సమర్పణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నాగసాని మాణిక్యం, నీరుడి వీరయ్య, నీరుడి ఆంజనేయులు, అంజయ్య, దేవరాజ్, మాదిరి పృధ్విరాజ్, హనుమంత్, వెంకటేష్, వేణు, నాగేష్, రవి, పెద్దబోయిన ఆంజనేయులు తదితర సంఘం పెద్దలు, సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# -ఆడబిడ్డల రక్షణలో రాజీ లేదు - నిందితులకు కఠిన శిక్ష తప్పదు!

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ఆడబిడ్డల రక్షణే మా బాధ్యత
- వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి, శ్రీకాంత్



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 27 )ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి పట్టణంలోని 22 వ వార్డు లో అక్షర ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన అమానుష ఘటన అత్యంత దురదృష్టకరం మరియు అమానవీయం. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రంగా స్పందించారు. చట్టం దృష్టిలో ఎవరూ అధికులు కారని, ఈ ఘాతుకానికి ఒడిగట్టిన వారు ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీస్ అధికారులను 25/03/2026 రోజున ఆదేశించారు తక్షణమే నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, ఆ కుటుంబానికి ఒక సోదరుడిగా తాను అండగా ఉంటానని గౌరవ ఎమ్మెల్యే శ్రీ. తూడి మేఘ రెడ్డి హామీ ఇచ్చారు. అన్యాయానికి గురైన బిడ్డకు న్యాయం చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది 26/03/2026 నాడు పోలీస్ ల సమాచారం మేరకు కొంత మంది ప్రతిపక్ష బి ఆర్ ఎస్ నాయకుల పై కేసు నమోదు చేయడం గల ప్రధాన కారణం అక్రమంగా స్కూల్ ఆవరణలోకి ప్రవేశించి వారిని భయభ్రాంతులకు గురి చేశారని స్కూల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కొందరిని పోలీసులు అరెస్టు చేస్తే అట్టి అరెస్టును ఎమ్మెల్యే చేయించారు అని నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం?వనపర్తి ప్రజలారా బి ఆర్ ఎస్ నాయకులు ఒక అమాయకురాలు ఆడపిల్ల కు జరిగిన అన్యాయం ని అవకాశం గా రాజకీయం లబ్దిని గమనించగలరు శుక్రవారం నాడు అని ఒక ప్రకటనలో తెలిపారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలోని వివేక్ గ్యాస్ట్రో -లివర్ -ఎండోస్కోపి -హాస్పిటల్ ను ప్రారంభించిన

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి






నాగర్ కర్నూల్ జిల్లా నగర నిజం మార్చి 27(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ సమీపంలో శుక్రవారం శ్రీరామ నవమి రోజున నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్స్ వివేక్ గ్యాస్ట్రో, లివర్ ఎండోస్కోపి సెంటర్ హాస్పిటల్‌ను మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేక్ హాస్పిటల్ ప్రజలకు తక్కువ ఫీజు తో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్లు నర్సులు సిబ్బంది మరియు మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర , వైస్ చైర్మన్ బాదం రమేష్ , స్థానిక కౌన్సిలర్లు, నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంద్రేశంలో నిబంధనలకు పాతర

- పీఎంఆర్ టౌన్‌షిప్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- అనుమతి ఒకటికి.. నిర్మాణం మరొకటికి
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం









నగర నిజం మార్చి 27: సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పీఎన్ ఆర్ టౌన్‌షిప్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**● అనుమతి ఒకటికి.. కట్టేది మరొకటి**

పిఎన్ఆర్ టౌన్‌షిప్‌లో జి2 అంతస్తుల కోసం అనుమతులు పొంది, క్షేత్రస్థాయిలో మాత్రం జి4, జి5 వరకు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. భవన నిర్మాణ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**● నోటీసులకే పరిమితమైన అధికారులు**

ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా, తాము ఇప్పటికే సదరు యజమానులకు రెండుసార్లు నోటీసులు జారీ చేశామని తెలిపారు. అలాగే తదుపరి చర్యల నిమిత్తం టాస్క్‌ఫోర్స్ అధికారులకు లేఖ రాసినట్లు ప్లానింగ్ అధికారులు వెల్లడించారు. అయితే, అధికారులు కేవలం నోటీసులకే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను నిలిపివేయడంలో విఫలమయ్యారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**● చర్యలు తీసుకోవాలని డిమాండ్**

అధికారుల ఉదాసీనత వల్లే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో మౌలిక వసతులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వదంతులు నమ్మొద్దు - గ్యాస్ ఇంధనం సరఫరా పై మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ భరోసా

- వాస్తవాలను గ్రహిద్దాం, ఆందోళనను వీడుదాం.
- అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు
- అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి
- మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు
- మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది
- మీద క్రిమినల్ కేసులు కలెక్టర్
- ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



మెదక్ బ్యూరో: నగర నిజం : 27 మార్చి -2026మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రజలు గమ నించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు.. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు.. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు.వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృధానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

# వరకట్పల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం - లడ్డు వేలంలో కొయ్యడ పరమేష్, స్వాతి గౌడ్ దక్కించుకున్నారు



వలిగొండ, మార్చి 27:( నగరనిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వర్కపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సాహంగా సాగిన వేలంలో కొయ్యడ పరమేష్ మరియు స్వాతి గౌడ్ లడ్డు దక్కించుకుని భక్తి భావాన్ని చాటుకున్నారు.లడ్డు దక్కించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ,"శ్రీ సీతారాముల ఆశీస్సులు అందరికీ కలగాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటున్నాం. ఈ పవిత్ర వేడుకలో భాగస్వామ్యం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంలో మునిగిపోయారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ,"ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతను పెంపొందిస్తాయి. భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహించడానికి అందరం కలిసి కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.మొత్తానికి వర్కపల్లి గ్రామంలో జరిగిన ఈ సీతారాముల కళ్యాణం మహోత్సవం భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# రాక్ టౌన్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





నాగోల్ /నగర నిజం : రాక్ టౌన్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాక్ టౌన్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీరామనవమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం నుండి అభిషేకాలు, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, అన్న ప్రసాద వితరణ , రాత్రి సీత రాముల ఊరేగింపు కోలాటాలతో ఎంతో కనుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎంపీ ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరాముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆకాంక్షించారు. అనంతరం కాలని అధ్యక్షులు వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి ఇక్కడ శ్రీరామ నవమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి దాదాపుగా 2000 మందికి పైగా కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఊరేగింపులో దాదాపుగా 300 మందికి పైగా కాలనీవాసులు పాల్గొన్నారని అన్నారు. శ్రీ రామ నవమి వేడుకలు ఇంత దిగ్విజయంగా జరగడానికి సహకరించిన కాలనీ వాసులకు భక్తులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఒక్క వేడుకే కాదు ప్రతి పండుగను కూడా తాము ఎంతో ఐక్యమత్యంగా నిర్వహించుకుంటామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కాలనీవాసులు, భక్తులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బండ్లగూడలో సీతారాముల కళ్యాణ్ ఉత్సవం ఘనంగా జరిగింది : డా.వై.రాజ్ కుమార్



చంద్రయాన్ గుట్ట/నగర నిజం : ప్రతివీదుల్లో సీతారాముల కళ్యాణం ఉత్సవాలు ఘనంగా జరిగాయని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా. వై.రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన బండ్లగూడ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవానికి విశ్వహిందూ రక్ష పరిషత్ అధ్యక్షురాలు నడింపల్లి యమునా పాఠక్, శ్రీ రామలింగేశ్వర ఫుడ్ ప్రాసెస్ అధిపతి చీల రాములు, వి. హెచ్. పి రాష్ట్ర నాయకులు సామ కృష్ణారెడ్డి, ఈదు జనార్దన్ యాదవ్, అనిల్ యాదవ్, పశుపతి యాదవ్, లక్ష్మణ్ యాదవ్, అనిల్ ముదిరాజ్, రాహుల్ బెద్ల, నరేష్ తదితరులతో పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరు శ్రీ రాముడి అడుగు జాడలో నడవాలని పిలుపునిచ్చారు.

# సాతంరాయి కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా రాములోరి పెళ్లి

**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**

**సతీ సమేతంగా స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న నరేందర్**





రాజేంద్రనగర్, మార్చి 27 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ పరిధిలోని సాతంరాయి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ సతీ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా సతీసమేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నాడు శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని సాతంరాయి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాతంరాయి గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ అమరావతి (అమ్ములు) దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల సంవత్సరంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న నరేందర్ అమరావతి దంపతులు.... స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కోదండ రాముడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు ఈ సందర్భంగా నరేందర్ అమరావతి దంపతులు ప్రకటించారు. కళ్యాణ వేడుకల అనంతరం నరేందర్ దంపతులతో పాటు వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పురోహితులు స్వామి వారి తలంబ్రాలతో పాటు ఆశీస్సులు అందజేశారు.

# పట్టు వస్త్రాలు....ముత్యాల తలంబ్రాలు సమర్పించిన గడ్డం శేఖర్ యాదవ్ దంపతులు

**సర్పంచ్ గా విజయం సాధించాక తొలిసారిగా రాములోరి కళ్యాణం నిర్వహించిన గడ్డం శేఖర్ యాదవ్ దంపతులు**






రాజేంద్రనగర్, మార్చి 27 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సర్పంచ్ హోదాలో తొలిసారిగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు గడ్డం శేఖర్ యాదవ్ విజయ దంపతులు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ దాదాపు రెండు వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో అపూర్వ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ గా విజయం సాధించాక తొలిసారిగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా చారిత్రాత్మక అమ్మబల్లి సీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ విజయా దంపతులు పాల్గొన్నారు. ఈ మేరకు స్వామివారికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. బ్యాండ్ మేళాల మధ్యన ఊరేగింపుగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. తాను సర్పంచ్ గా విజయం సాధించాక తొలిసారిగా శ్రీ సీతారాముల వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందని గడ్డం శేఖర్ యాదవ్ ప్రకటించారు. శ్రీ సీతారాముల కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కళ్యాణ వేడుకలు అనంతరం అమ్మపల్లి ఆలయ వేద పండితులు సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ విజయ దంపతులను ఆశీర్వదించి స్వామివారి తలంబ్రాలను అందజేశారు.

# చిత్రా లేఔట్‌లో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం

## వేలాది భక్తులతో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





ఎల్బీనగర్, మార్చి 27 (నగర నిజం) ఆర్కే పురం డివిజన్ పరిధిలోని చిత్రా లేఔట్‌లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చిత్రా లేఔట్ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వివరించగా, ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం ఉదయం 11:50 గంటలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణంతో ప్రధాన ఘట్టానికి చేరుకుందని తెలిపారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తి పరవశంతో వీక్షించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను భక్తులు అభినందించారు. ఇక సాయంత్రం 6 గంటలకు ఎదురుకోలు వేడుక, పల్లకి సేవ, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రా లేఔట్ అధ్యక్షులు పెండ్యాల నాగేష్, ప్రధాన కార్యదర్శి జి కృష్ణారెడ్డి, కోశాధికారి మల్లికార్జున్ రేపాల, సత్యనారాయణ రెడ్డి, కృష్ణా రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శరత్ బాబు, రాజేష్, దివాకర్ రావు, శ్రీనివాస్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే చిత్రా లేఔట్ నివాసితులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా చిత్రా లేఔట్ ప్రాంతం శ్రీరామనామ స్మరణతో మార్మోగుతూ భక్తి పరవశంలో మునిగిపోయింది.

# కవాడిపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**ముఖ్య అతిథులు: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**
**హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్**



హయత్ నగర్, మార్చి 27 (నగర నిజం) కవాడిపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసి, అందరికీ శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. వేడుకలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# చైతన్యపురిలో శ్రీరామనవమి శోభాయాత్ర ఘనంగా నిర్వహణ








ఎల్బీనగర్, మార్చి 27 (నగర నిజం) శ్రీరామనవమి సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం, న్యూ ఎన్ఎంసిహెచ్ కాలనీలలో శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ శోభాయాత్రలో భక్తులు భారీగా పాల్గొని శ్రీరాముడి నామస్మరణతో ప్రాంతాన్ని భక్తిమయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. అలాగే నాయకులు నరేష్, నవీన్, శ్రీధర్, సాయి, రాజు తదితరులు పాల్గొని వేడుకలకు మరింత ఊపును తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. వేడుకలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# సాక్షి టెక్నో స్కూల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు







ఎల్బీనగర్, మార్చి 27 (నగర నిజం) హస్తినాపురం సాక్షి టెక్నో స్కూల్‌లో స్కూల్ చైర్మన్ మహిజా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, విద్యార్థినీలు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీరాముని జీవిత చరిత్ర, ఆయన ఆదర్శాలు, ధర్మబోధలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మహిజా రెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడు భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కారం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, భక్తి, సాంప్రదాయాలపై అవగాహన పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మన్సూరాబాద్‌లో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పోరెడ్డి కవితా రెడ్డి"**








మన్సూరాబాద్, మార్చి 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మన్సూరాబాద్ చౌరస్తా, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, చంద్రపురి కాలనీ, సాయినాథ్ కాలనీ, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు"మన్సూరాబాద్ డివిజన్ జిల్లా కౌన్సిల్ మెంబర్, రెడ్డి జాగృతి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోరెడ్డి కవితా రెడ్డి" ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె భక్తులతో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మన్సూరాబాద్ పెద్ద చెరువు కమిటీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# శ్రీరామ నవమి కళ్యాణం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహణ







నార్త్ లాలగూడ, మార్చి 28, (నగర నిజం) : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నార్త్ లాలగూడలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమాన్ని మధుసూదనాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఖేణం పంతులు శాస్త్రోక్తంగా కళ్యాణ వేడుకలను జరిపించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణం ఘనంగా సాగింది. ఈ వేడుకల్లో టి. పద్మారావు గౌడ్, రామేశ్వర్ గౌడ్, లింగాని శ్రీనివాస్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, చుక్కల వేణు, సునీల్ ముదిరాజ్, అమర్, రాజు, తిరుమలేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చుక్కల వేణు, వైస్ చైర్మన్ పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్ తిరుమలేష్ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి,ఏసీపీ శశాంక్ రెడ్డి, విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అలాగే సీఐ అశోక్ కుమార్, ఎస్బీ ఆదిరెడ్డి హాజరై భక్తులతో కలిసి కళ్యాణాన్ని వీక్షించారు. కమిటీ సభ్యులు చరణ్, ప్రవీణ్, సంతోష్, అరుణ్, మనోజ్ కార్యక్రమ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొని భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది.





